క్లుప్తంగా

ఆలయ పునర్నిర్మాణానికి రూ.2లక్షల విరాళం



ఆలయ చైర్మన్‌కు చెక్కు అందజేస్తున్న దాత గుండా లచ్చయ్య

హాలియా: మండల పరిధిలోని పేరూర్ గ్రామంలో గల స్వయంభూ సోమేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన గుండా సువర్ణ జ్ఞాపకార్థం ఆమె భర్త గుండా లచ్చయ్య, కుమార్తెలు లావణ్యశ్రీనివాస్, సునీతావేణుగోపాల్ శనివారం రూ. 2,00,116 విరాళం అందించారు. ఆలయ కమిటీ చైర్మన్ రాయనబోయిన రామలింగయ్య దాతలను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ యడవెల్లి సుధారాణినాగరాజు ఉన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

దేవరకొండ: సైబర్ నేరాల పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని దేవరకొండ షీటీం ఎస్‌ఐ సాలకమ్మ అన్నారు. శనివారం పట్టణంలోని ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో షీటీంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. చిన్నారులు, మహిళలు, విద్యార్థినులపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే వెంటనే షీటీంకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం వివిధ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శారదాదేవి, బాల, అలివేలు, లింగారెడ్డి, రేణుక, కోటయ్య, ప్రభాకర్ తదితరులున్నారు.

బీమా చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఈఎంఆర్‌ఐ, జీహెచ్‌ఎస్ ప్రోగ్రాం మేనేజర్ నజీర్

హాలియా: పశువుల అంబులెన్స్ డ్రైవర్‌గా పనిచేస్తున్న పట్టణానికి చెందిన రాచూరి గిరిబాబు ఇటీవల ప్రమాదవశాత్తు ఎడమ కాల్వలో పడి మృతిచెందాడు. దీంతో ఈఎంఆర్‌ఐ, గ్రీన్ హెల్త్ సర్వీసెస్(జీహెచ్‌ఎస్) సంస్థ ద్వారా మంజూరైన రూ.5లక్షల ప్రమాద బీమా చెక్కును శనివారం ఈఎంఆర్‌ఐ, జీహెచ్‌ఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీర్ మృతుడి భార్య అంజమ్మకు అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ ఎండీ రహీమ్, ఎండీ మహబూబ్, సిబ్బంది ఎస్‌కే గౌస్‌పాషా, సునీల్‌కుమార్, ఎం. జానారెడ్డి, కె. కరుణాకర్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా చేపట్టాలి



కొండమల్లేపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో ప్రచారం చేస్తున్న టీపీయూఎస్ సభ్యులు

కొండమల్లేపల్లి: ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా చేపట్టాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కొనుగంటి హనుమంతరావు ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో శనివారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో టీపీయూఎస్ అభ్యర్థి ఏవీఎన్ రెడ్డితో కలిసి ఆయన ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. టీపీయూఎస్ అభ్యర్థిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించేందుకు కృషిచేయాలని అన్నారు. కార్యక్రమంలో టీపీయూఎస్ బాధ్యులు తెల్కలపల్లి వెంకటయ్య, అలుగుబెల్లి పాపిరెడ్డి, ఇరుగు శ్రీరాములు, పాలిశెట్టి భిక్షపతి, కట్టబోయిన శ్రీనివాస్, రవీందర్‌రావు, దామోదర్‌రెడ్డి, అంకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోంది

పెద్దవూర: రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల పట్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులుయాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన బీసీ సంఘం మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలకు కేటాయించిన రూ.57 కోట్లు కనీసం మరమరాలకు కూడా సరిపోవని అన్నారు. ఈ నిధులతో బీసీ గురుకులాలు, వసతిగృహాల నిర్వహణ భారమవుతుందని, దీంతో బీసీ విద్యార్థులు పౌష్టికాహారానికి దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. సమావేశంలో సంఘం జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు వెంకట్, నియోజకవర్గ అధ్యక్షుడు మోర మధుయాదవ్, రామదాసు, మేకల శివ, బెజవాడ అనిల్‌గౌడ్, విజయ్, పండు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలనాథుడి కల్యాణానికి వేళాయే..!

- ప్రత్యేక ఆకర్షణగా ఎద్దుల పందేలు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని రంగుండ్ల గ్రామ పరిధిలో గల గుట్టపై కొలువైన అలివేలుమంగ సమేత తిరుమలనాథస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతి ఏడాది మాఘశుద్ధ పౌర్ణమి రోజున కల్యాణోత్సవం నిర్వహిస్తుండటం ఆనవాయితీగా వస్తోంది. ఈ మేరకు ఆదివారం ఉదయం 7.15 గంటల నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 11.59 గంటలకు స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.





రంగుండ్ల గ్రామంలోని గుట్టపై గల తిరుమలనాథస్వామి ఆలయం

మూడు రాష్ట్రాల ఎడ్ల పందేలు..

తిరుమలనాథుడి బ్రహ్మోత్సవాలు అనగానే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ముందుగా గుర్తుకు వచ్చేది ఎడ్ల పందేలు. గత కొన్ని సంవత్సరాల నుంచి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఇక్కడ ఎడ్ల పందేలు నిర్వహిస్తున్నారు. ఈసారి కూడా ఆదివారం మధ్యాహ్నం 2.00 గంటలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ఎడ్ల పందేలు జరుగనున్నాయి. ఈ ఎడ్ల పందేలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నాగార్జునసాగర్ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

అన్ని ఏర్పాట్లు చేశాం



తిరుమలనాథుడి కల్యాణానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాం. గతంలో భక్తులు కొండపైకి వెళ్లేందుకు ఇబ్బందులు పడేవారు. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గత సంవత్సరం రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేశాం. ఆయల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నాం.

– బుర్రి రాంరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్

గుట్టపైకి రోడ్డు మార్గం..

గతంలో గట్టపైకి వెళ్లాలంటే రోడ్డు సరిగ్గా లేక భక్తులు ఇబ్బందులు పడేవారు. దీంతో ఆలయ కమిటీ గత ఏడాది నుంచి కొండపైకి వాహనాలు వెళ్లేలా రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేశారు.

బడ్జెట్‌లో రూ.20వేల కోట్లు కేటాయించాలి



మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్

మిర్యాలగూడ టౌన్: రాష్ట్ర అసెంబ్లీలో సోమవారం ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో బీసీలకు రూ.20వేల కోట్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సంఘం అనుబంధ సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గత బడ్జెట్‌లో బీసీలకు రూ.5,698 కోట్లు కేటాయించిందని, జనాభాలో 50శాతం పైగా ఉన్న బీసీలకు బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించడం సరికాదన్నారు. గత నాలుగేళ్లుగా బీసీ కార్పొరేషన్ నిధులు విడుదల చేయకపోవడంతో నిరుద్యోగ యువత దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరారు. సమావేశంలో బంటు వెంకటేశ్వర్లు, సందేనబోయిన జయమ్మ, జిల్లా కార్యదర్శి బంటు కవిత, గుండెబోయిన నాగేశ్వర్‌రావు, ఎర్రబెల్లి దుర్గయ్య, జయరాజు, మురళీయాదవ్, సావిత్రి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

12న పదో తరగతి మోడల్ టెస్ట్

మిర్యాలగూడ అర్బన్: పదో తరగతి విద్యార్థులకు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఈ నెల 12న మోడల్ టెస్ట్ నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్ అన్నారు. మోడల్ టెస్ట్‌కు సంబంధించిన కరపత్రాలను శనివారం ఆయన మిర్యాలగూడ పట్టణంలో విడుదల చేశారు. వివరాలకు 7730005726, 9182865288 నంబర్లను సంప్రదించాలన్నారు.

బీజేపీ బలోపేతమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న సినీ నటి కవిత

మిర్యాలగూడ: బీజేపీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు కృషిచేయాలని మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గ పాలక్, సినీ నటి కవిత అన్నారు. శనివారం మాడ్గులపల్లి మండలం చిరుమర్తి గ్రామంలో నిర్వహించిన బీజేపీ మండల కార్యవర్గ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ అసెంబ్లీ కన్వీనర్ రతన్‌సింగ్‌నాయక్, బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మకంటి నరసింహ, నాయకులు సురేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

హాలియా: అనుముల మండలంలోని మారేపల్లి గ్రామంలో గల అలివేలుమంగ సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 450 ఏళ్ల చరిత్ర గల ఈ ఆలయ బ్రహ్మోత్సవాలను పది రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామి మంగళ శాసనములతో 6వ తేదీన తిరుకల్యాణం, 9వ తేదీన రథోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గడిద శ్రీకాంత్ యాదవ్, అసిస్టెంట్ కమిషనర్ మహేందర్ కుమార్, పరిశీలకులు ఈసం రమేష్, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, సర్పంచ్ గుండెబోయిన వెంకన్నయాదవ్, కవిత, పూజారి శేషాచార్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

డిండి: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటయ్య, ఉప సర్పంచ్ నూకం వెంకటేష్, జి. శ్రీను, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

కొండమల్లేపల్లి: మాల మహానాడు దేవరకొండ డివిజన్ అధ్యక్షుడిగా ఎన్నికైన యేకుల సురేష్‌ను శనివారం వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు సన్మానించారు. కార్యక్రమంలో మంగ్యానాయక్, ఖదీర్, మహేందర్, సేవానాయక్‌తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండను జిల్లాగా ఏర్పాటు చేయాలి

దేవరకొండ: దేవరకొండను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని జిల్లా సాధన సమితి సభ్యుడు లాలునాయక్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా సాధన ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని అన్నారు. సమావేశంలో వనం చంద్రమౌళి, గాజుల రాజేశ్, జీవన్, నరసింహ, నారాయణరెడ్డి, బాబురాం, దామోదర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

నాగార్జునసాగర్: కేసుల సత్వర పరిష్కారం కొరకు నిడమనూరు కోర్టులో ఈ నెల 4 నుంచి 11వ తేదీ వరకు లోక్‌అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు విజయపురి టౌన్ ఎస్‌ఐ రాంబాబు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులు, పబ్లిక్ న్యూసెన్స్ కేసులు నమోదైన వారు లోక్‌అదాలత్‌లో చలానా చెల్లించి కేసును పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మిర్యాలగూడ టౌన్: ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను శనివారం మండలంలోని యాద్గార్‌పల్లి శివారులో పట్టుకున్నట్లు మిర్యాలగూడ రూరల్ ఎస్‌ఐ దోరేపల్లి నర్సింహులు తెలిపారు. ట్రాక్టర్‌ను సీజ్ చేసి తక్కెళ్లపాడుకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ సర్వయ్య, ట్రాక్టర్ ఓనర్ కె. మహేష్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

లోవోల్టేజీ సమస్య పరిష్కరించాలని వినతి

చింతపల్లి: మండల కేంద్రంలో లోవోల్టేజీ సమస్యతో పాటు విద్యుత్ కోతలు విధిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు శివర్ల రమేశ్‌యాదవ్ అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని శనివారం విద్యుత్ ఏఈ, డిప్యూటీ తహసీల్దార్లకు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బొడ్డు శ్రీనివాస్, వెన్నం శేఖర్, బొడ్డు మహేశ్, గొడుగు శ్రీనివాస్, చెన్నయ్య, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మకు బోనాల సమర్పణ

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో నూతనంగా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ దేవస్థానంలో శనివారం మహిళా భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. గ్రామ పురవీధుల గుండా బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ముగిసిన క్రీడా పోటీలు

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీలో గల క్లియో స్పోర్ట్స్ ఎరీనాలో ఈ నెల 1వ తేదీ నుంచి నిర్వహిస్తున్న మండల స్థాయి ఇంటర్ స్కూల్ క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీలు శనివారంతో ముగిశాయి. గెలుపొందిన విజేతలకు మిర్యాలగూడ వన్ టౌన్ సీఐ రాఘవేందర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో క్లియో స్పోర్ట్స్ ఎరీనా మేనేజింగ్ డైరెక్టర్ ఏచూరి హర్ష, రేపాల లక్ష్మీకాంతం, నేతి వెంకటేశ్వర్లు, బ్యాడ్మింటన్ కోచ్ రామకృష్ణ, పందిరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌యూఐ నాయకుల అరెస్టు సరికాదు

దేవరకొండ: అసెంబ్లీ ముట్టడికి వెళ్లిన ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ తదితరులను అరెస్టు చేయడం సరికాదని, వారిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ శనివారం దేవరకొండ సీఐ శ్రీనివాసులుకు స్థానిక ఎన్‌ఎస్‌యూఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎన్‌ఎస్‌యూఐ నియోజకవర్గ నాయకుడు నేనావత్ కుమార్‌నాయక్ మాట్లాడుతూ.. అరెస్ట్ చేసిన ఎన్‌ఎస్‌యూఐ నాయకులను ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారని, అక్కడి నుంచి టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఎక్కడికి తీసుకెళ్లారనేది తెలియడం లేదని అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సాజిద్, కార్తీక్, సోహెల్, సందీప్, అఖిల్, జోయల్ తదితరులున్నారు.

వైభవంగా ఇరుముడి కార్యక్రమం

మిర్యాలగూడ అర్బన్: మండలంలోని తడకమళ్ల గ్రామంలో గల శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య ఆలయంలో మాలధారులు శనివారం ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. మాలధారులు ఇరుముడులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలులో ఆదివారం జరిగే కల్యాణానికి బయల్దేరి వెళ్లారు.కార్యక్రమంలో గురుస్వామి ఎర్ర శ్రీను, మాలధారులు పతాని వెంకటేశ్వర్లు, బొజ్జ సైదులు, నర్సయ్య, అప్పల యాదయ్య, అనంతుల గోపి, దండ శ్రీను తదితరులున్నారు.

అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలి

మిర్యాలగూడ అర్బన్: యాదాద్రి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో విలేకరిపై మున్సిపల్ చైర్మన్, అతడి అనుచరులు దాడి చేయడమే కాకుండా అక్రమ కేసులు పెట్టడం దారుణమని, తక్షణమే అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు అయ్యూబ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మిర్యాలగూడలో డీఎస్పీ కార్యాలయం ఎదుట టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం డీఎస్పీ పి. వెంకటగిరికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఖాజీ హమీదుద్దీన్, నామిరెడ్డి నరేందర్‌రెడ్డి, జయరాజు, మంద సైదులు, నాగాచారి, రామకృష్ణ, మహేష్ తదితరులున్నారు.

రౌడీ షీటర్ అరెస్ట్.. రిమాండ్

మిర్యాలగూడ అర్బన్: యువకులపై దాడిచేసి చంపుతానని బెదిరించిన రౌడీ షీటర్‌పై టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం సీఐ నిగిడాల సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. జనవరి 23న సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో జగదీష్ తన బంధువుల ఇంట్లో జరిగే వేడుకకు మిర్యాలగూడ పట్టణంలోని ఇస్లాంపురకు చెందిన రౌడీషీటర్ మహ్మద్ జునేద్‌ను ఆహ్వానించాడు. కాగా ఇదే వేడుకకు శాంతినగర్‌కు చెందిన వినయ్ తన స్నేహితులతో కలిసి హాజరయ్యాడు. ఇరువురి మధ్య గతంలో పాత కక్షలు ఉండటంతో దానిని దృష్టిలో పెట్టుకుని వేడుకలో ఎదురుపడిన వినయ్ పట్ల అసభ్యకరంగా వ్యవహరించారు. దీంతో ఇరువురి మధ్య మాటామాటా పెరిగి విజయ్‌తో పాటు అతడి స్నేహితుడు నరేష్ పై జునేద్ గ్యాంగ్ దాడి చేసి గాయపరిచారు. దీంతో బాధితులందరు నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా నిందుతుడు జునేద్ పై కేసు నమోదైంది. దీంతో ఆ కేసును వెనకకు తీసుకోవాలని లేకుంటే చంపేస్తానని జునేద్ వినయ్‌ని ఫోన్‌లో బెదిరించాడు. కేసు వాపస్‌కు నిరాకరించడంతో జనవరి 24న తన 30మంది అనుచరులను బుల్లెట్ వాహనాలపై శాంతినగర్‌లోని వినయ్ ఇంటికి పంపించి భయానక వాతావరణం సృష్టించారు. బుల్లెట్ వాహనాలను శబ్దం చేస్తూ ఇంటి చుట్టూ చక్కర్లు కొడుతుండటంతో వినయ్ కుటుంబ సభ్యులుయాందోళనకు గురై టూటౌన పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులను చూసి పరారయ్యారు. బాధితుడు సముద్రాల వినయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా పరారీలో ఉన్న రౌడీ షీటర్ జునేద్ శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. కాగా ఈ కేసులో ప్రమేయం ఉన్న జునెద్ అనుచరుల వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. కాగా జునెద్ పై గతంలో వన్‌టౌన్ పోలీసులు పీడీ యాక్ట్ నమోదు చేయగా హైదరాబాద్ పీపుల్స్‌ప్లాజా సమీపంలో రాంగోపాల్‌పేటలో 2019 లో జరిగిన ఓ హత్య కేసులో ప్రధాన నిందుతుడిగా ఉన్నట్లు పోలీసులు చెప్పారు.

సీఎం కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు



లక్ష్మీదేవిగూడెంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

మిర్యాలగూడ: సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మాడ్గులపల్లి మండలంలోని రావులపెంటలో సీడీపీ నిధులు రూ.5లక్షలతో నల్లగొండ, రంగారెడ్డి జిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం భవన నిర్మాణానికి, మంగాపురం, లక్ష్మీదేవిగూడెం గ్రామాల్లో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.40లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు, రూ.30లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి, ఆమనగల్లులో రూ.60లక్షలతో, రావులపెంటలో రూ.25లక్షలతో, సల్కునూరులో రూ.20లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మతో కలిసి శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని ప్రతిఒక్కరూ కొనియాడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీతాకృపయ్య, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గడ్డం స్పృధర్‌రెడ్డి, రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, కట్టా మల్లేష్‌గౌడ్, పేరాల కృపాకర్‌రావు, సర్పంచ్‌లు చిర్ర మల్లయ్య యాదవ్, సాయిని సైదులు, చెరుకుపల్లి కృష్ణవేణి, అంకెపాక రాజు, దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీలు నంద్యాల శ్రీరాంరెడ్డి, మేక లలితారవి, గడ్డం రాములమ్మవెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మహిషాసురమర్ధినికి ప్రత్యేక పూజలు



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు దంపతులు



అమ్మవారి సన్నిధిలో మాజీ మంత్రి జానారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్

అడవిదేవులపల్లి: మండల కేంద్రంలోని మహిషాసురమర్ధిని అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా శనివారం స్థానిక ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు, జయ దంపతులతో పాటు వారి కుమారుడు నలమోతు సిద్దార్థ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ కూడా హాజరై పూజలు చేశారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కూరాకుల చినరామయ్య, మాజీ ఎంపీపీ కూరకుల మంగమ్మ, సర్పంచ్ కొత్త మర్రెడ్డి, కోఆప్షన్ సభ్యులు బాబుజాన్, బండి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమావత్ బాలునాయక్, పాదిల శ్రీనివాస్, గాజుల శ్రీనివాస్, మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, గోపగాని హనుమంతు తదితరులున్నారు.

రోజూ నీటిని విడుదల చేయాలి

మిర్యాలగూడ: ఆయకట్టు రైతులకు సాగర్ ఎడమ కాల్వ నీటిని వారబంధి పద్ధతిలో అందించడం వల్ల చివరి భూములకు నీరందక పంటలు ఎండిపోతున్నాయని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చివరి భూములకు నీరందకపోవడంతో పంట పొలాలకు తెగుళ్ల సోకే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం వారబంధి పద్ధతిని ఎత్తివేసి ప్రతిరోజు సాగునీటిని అందించాలని కోరారు. లేదంటే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య, రాష్ట్ర నాయకులు పగిడి రామలింగయ్య, నాయకులు మాలి కాంతారెడ్డి, కాకులూరి బసవయ్యగౌడ్, ఓంప్రకాశ్, కందుల నరసింహారెడ్డి, తలకొప్పుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



హాలియా: చింతగూడెం జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులతో ఉపాధ్యాయులు

హాలియా: మండలంలోని చింతగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఏ. వేమారెడ్డి, శ్యాంప్రసాద్‌రెడ్డి, పాషా, పురం వెంకటయ్య, పేర్ల వెంకటేశ్వర్లు, మధు, లింగయ్య, శ్రీనివాస్, సుజాత తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలో లక్ష్య ఉన్నత పాఠశాలలో కూడా విద్యార్థులే ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, వివిధ శాఖల అధికారులుగా వ్యవహరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు సతీష్, నాగేండ్ల విజయభాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అనుముల శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదలకు ‘డబుల్’ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ అర్బన్: ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నాలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి



హాలియా: మున్సిపల్ మేనేజర్ రఫీకి వినతి పత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

మిర్యాలగూడ అర్బన్: అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పేదలందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడ పట్టణంలోని సుందరయ్య పార్కు నుంచి రాజీవ్‌చౌక్ మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో జూలకంటి పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు ముడావత్ రవినాయక్, పోలేబోయిన వరలక్ష్మి, వినోద్‌నాయక్, రెమడాల పరశురాములు, చౌగాని సీతారాములు తదితరులున్నారు.

హాలియాలో..

హాలియా: హాలియా మున్సిపాలిటీలో ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మున్సిపల్ మేనేజర్ రఫీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కున్‌రెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ.. పట్టణంలోని 48 సర్వే నంబర్‌లో నివాసముంటున్న వందలాది మంది పేదలకు తక్షణమే ఇళ్ల పట్టాలు అందించి రోడ్లు, డ్రెయినేజీ, కరెంట్, తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పొదిల వెంకన్న, కారంపూడి ధనమ్మ, అన్నెపాక శ్రీనివాస్, అనుముల అంజి తదితరులు ఉన్నారు.

పెద్దవూరలో..

పెద్దవూర: నిరుపేదలందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని శనివారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కున్‌రెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ.. గత ఎనిమిది సంవత్సరాలుగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం నియోజకవర్గంలో ఏ ఒక్కరికీ ఇల్లు గాని, ఇళ్ల స్థలాలు గాని ఇవ్వలేదని అన్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసి ఒక్కొక్కరికి 120 గజాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.ఐదు లక్షలు ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 9వ తేదీన ఇందిరాపార్కు వద్ద నిర్వహించే మహా ధర్నాకు ఇల్లులేని పేదలంతా పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దోరెపల్లి మల్లయ్య, చెన్ను లచ్చిరెడ్డి, తుడుం వెంకటయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మాడ్గులపల్లిలో..

మిర్యాలగూడ: మాడ్గులపల్లి మండలంలోని పేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, పుల్లెంల శ్రీకర్, దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, తంగెళ్ల నాగమణి, బొమ్మకంటి అంజయ్య, బోరబండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లిలో..

మిర్యాలగూడ: పేదలకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని వేములపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా సీపీఎం ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు వల్లమల్ల ఎల్లయ్య, పాల్వాయి రాంరెడ్డి, కోడిరెక్క వెంకన్న, రాధిక, పుట్టల సంపత్, ఎల్లయ్య, లక్ష్మయ్య, ఇందిరమ్మ, ఏసు, వెంకన్న, సుకన్య, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



పెద్దవూర: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



మాడ్గులపల్లి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు



వేములపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు